www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 68 | సోమవారం | 30, డిసెంబర్ 2024

॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

**విలేకరులు కావలెను:**



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును


పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

## మత్తుమందు దొరకని
# రాష్ట్రంగా తెలంగాణ

డ్రగ్స్ క్రయవిక్రయాలకు
### భయపడాల్సిందే!

- 9.87% పెరిగిన క్రైమ్.. రికవరీలు అద్భుతం
- పక్కా వ్యూహంతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట
- సొత్తును వెనక్కు తేవడంలో రాష్ట్రం టాప్
- ఫోన్ ట్యాప్ కేసులో ఇంటర్‌పోల్ సాయం
- 'సంధ్య థియేటర్'పై విచారణ సాగుతోంది
- వార్షిక నివేదిక విడుదలలో డీజీపీ జితేందర్






**హైదరాబాద్, డిసెంబర్ 29 (వార్త వేదిక సూర్య):** "తెలంగాణలో డ్రగ్స్ అమ్మాలన్నా.. కొనాలన్నా భయపడేలా.. పట్టుబడితే శిక్ష తప్పదనేలా చర్యలు తీసుకుంటున్నాం. డ్రగ్స్ రహితంగా.. మత్తుమందు దొరకని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నాం" అని డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఈ ఏడాది మొత్తం 1,942 డ్రగ్స్ కేసుల్లో 4,682 మందిని అరెస్టు చేశామని, రూ.142.95 కోట్ల విలువైన మత్తుపదార్థాలను సీజ్ చేశామని గుర్తుచేశారు. ఈ కేసుల్లో నిందితులకు చెందిన రూ.55.8 కోట్ల ఆస్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆదివారం ఆయన రాష్ట్ర వార్షిక నేర నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. మావోయిస్టుల కట్టడికి, సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. "సైబర్ నేరాల్లో డబ్బు పోగొట్టుకున్న వారికి రూ.180 కోట్ల మేర తిరిగి ఇప్పించాం. ఈ ఏడాది సైబర్ నేరాలకు సంబంధించి 25,184 ఫిర్యాదులు వచ్చాయి. గత ఏడాది(17,571 ఫిర్యాదులు)తో పోలిస్తే.. సైబర్ నేరాల్లో 25.18% పెరుగుదల ఉంది. సైబర్ నేరాల్లో రికవరీకి సంబంధించి దేశంలోనే తెలంగాణ టాప్‌లో ఉంది" అని వ్యాఖ్యానించారు. మొత్తమ్మీద ఈ ఏడాది నేరాల్లో 9.87% పెరుగుదల ఉందన్నారు. "గత ఏడాది మొత్తం 2,13,121 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది వాటి సంఖ్య 2,34,158గా ఉంది. వీటిల్లో 1,55,639 కేసులను నవంబరు నెలాఖరులోగా పరిష్కరించాం. ప్రాసిక్యూషన్, పోలీసు శాఖ కలిసి పనిచేయడం వల్ల చాలా కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేయడం సాధ్యమైంది. వీటిల్లో మూడు మరణ శిక్షలు, 215 జీవిత ఖైదు శిక్షలున్నాయి. శిక్షలు పడ్డ వారిలో 35 మంది రౌడీషీటర్లున్నారు" అని వివరించారు.

#### మహిళలపై నేరాలు

మహిళలపై నేరాలు స్వల్పంగా పెరిగాయని డీజీపీ చెప్పారు. గత ఏడాది 19,013 కేసులు నమోదవ్వగా.. ఈ ఏడాది వాటి సంఖ్య 19,922కు పెరిగిందన్నారు. రాష్ట్రంలో మిస్సింగ్ కేసుల్లో 18% మేర తగ్గుదల నమోదైందని వివరించారు.

"రాష్ట్రంలో పనిచేస్తున్న 27 భరోసా కేంద్రాలు గృహహింస, వరకట్న వేధింపులు, అత్యాచారం కేసుల్లో బాధితులకు అండగా ఉంటున్నాయి. ఈ ఏడాది షీటీమ్స్‌కు 10,862 ఫిర్యాదులు రాగా.. వాటిపై 830 కేసులు నమోదు చేశాం. మిగతా వాటిల్లో 3,329 పెటీ కేసులు. ఇతర కేసులను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించాం. భరోసా కేంద్రాలకు 2,964 ఫిర్యాదులు వచ్చాయి. వీటిల్లో 1,974 పోక్సో కేసులు కాగా.. 574 అత్యాచారాలు, 436 ఇతర వేధింపులకు సంబంధించిన కేసులున్నాయి" అని వెల్లడించారు. రేప్, పోక్సో కేసులకు సంబం?ధించి బాధితులకు ప్రభుత్వం రూ.5.42కోట్ల మేర నష్టపరిహారం ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు.

#### రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని జితేందర్ తెలిపారు. "గత ఏడాది 23,491 రోడ్డు ప్రమాద కేసులు నమోదవ్వగా.. ఈ వాటి సంఖ్య 20,702కు తగ్గాయి. రోడ్డు ప్రమాదాల్లో మరణాలు కూడా 1.49% మేర తగ్గాయి. గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 6,640మంది మరణించగా, ఈ ఏడాది 6,541మంది మరణాలు నమోదయ్యాయి. అత్యంత ఘోరమైన ప్రమాదాలు 2,336 నుంచి 1,018కి తగ్గాయి" అని వివరించారు. రోడ్డు ప్రమాదాల బ్లాక్‌స్పాట్లను ఎప్పటికప్పుడు గుర్తించి, ఇంజనీరింగ్ నిపుణులతో చర్చించి, తగు చర్యలు తీసుకోవడం ప్రమాదాల్లో తగ్గుదల సాధ్యమైందన్నారు.

#### పిల్లల రక్షణకు హ్యాండ్ బుక్

డిజిటల్ యుగంలో చిన్నారులు సైతం స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లను వాడుతున్నారు. ఇంటర్నెట్‌ను సర్ఫ్ చేయగలుగుతున్నారు. ఈ నేపథ్యంలో పిల్లల భద్రతకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో(సీఎసబీ) రూపొందించిన హ్యాండ్ బుక్‌ను డీజీపీ విడుదల చేశారు. స్మార్ట్ ఫోన్లను పిల్లలు ఎంత సేపు వాడవచ్చు? ఏయే యాప్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి? పేరెంటల్ కంట్రోల్ ఎలా? తదితర అంశాలపై సైబర్ సెక్యూరిటీ నిపుణులు అందజేసిన సూచనలను హ్యాండ్ బుక్‌లో పొందుపరిచినట్లు డీజీపీ వివరించారు.

#### చలానాలు మా లక్ష్యం కాదు

ట్రాఫిక్ చలాన్ల ద్వారా రూ. 100 కోట్లు లేదా రూ.200 కోట్లను ప్రభుత్వానికి ఇవ్వడం తమ లక్ష్యం కాదని డీజీపీ స్పష్టం చేశారు. రహదారి భద్రత, ప్రయాణికుల ప్రాణాలను కాపాడడం తమ విధి అని వివరించారు. 2014కు ముందు 4% మంది వాహనదారులే హెల్మెట్ ధరించేవారని, ఇప్పుడు వారి శాతం 80కి పెరిగిందన్నారు. రోజూ 3,500 కొత్త వాహనాలు రోడ్డెక్కుతున్నాయని, వీటిల్లో ఒక్క హైదరాబాద్‌లోనే 2 వేలకు పైగా ఉంటాయన్నారు.



## కన్హా శాంతివనం
# ప్రపంచానికి ఆదర్శం

- పర్యావరణం, మహిళాసాధికారత, విద్యారంగాల్లో సంస్థ కృషి అభినందనీయం
- సమాజహితం కోరుతూ శాంతివనం ఏర్పాటు చేసిన కమలేశ్ పాటిల్ అందరికీ స్ఫూర్తి
- శాంతివనంలో కలియతిరిగిన ముఖ్యమంత్రి బృందం
- సంస్థ చేస్తున్న కృషి అభినందనీయం
- కొనియాడిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- పద్మభూషణ్ కమలేష్‌పాటిల్ (దాజీ)కి ప్రత్యేక అభినందనలు
- గాలిబుడగ మొక్క నాటిన సిఎం

**రంగారెడ్డి, డిసెంబర్ 29 (వార్త వేదిక సూర్య):** ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రంగా విరాజిల్లుతు న్న కన్హా శాంతివనం తెలంగాణకే తలమానికమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా, షాద్‌నగర్ నియోజకవ ర్గం, నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామ శివారులో గల కన్హా శాంతివనాన్ని ఆయన ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కన్హాశాంతివన నిర్వాహకులు, పద్మభూషణ్ కమలేష్‌పాటిల్ (దాజీ)ని ప్రత్యేక అభినందించారు. కన్హా శాంతివనం రాష్ట్రంలో ఏ ర్పాటు కావడం మనందరికీ గర్వకారణమ ని అన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లా డుతూ.. సుస్థిరత, అటవి పెంపకం, మహిళా సాధికారత, విద్యారంగాల్లో

మిగతా 5లో..

ఐదురోజుల్లో పెరగనున్న
### చలి తీవ్రత



**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** రానున్న ఐదు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరుగుతోంది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆ వివరాలను విడుదల చేసింది. నైరుతి రుతుపవనాల కారణంగా గత వారం రోజులు రాష్ట్రంలో మేఘాలు కమ్ముకున్నాయని. ప్రస్తుతం మేఘాలు తక్కువగానే ఉన్నాయని పేర్కొంది. దీంతో చలి తీవ్రత పెరిగే ఛాన్స్ ఉందని వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో పొగమంచు ఎక్కువగా ఉంటుందని తెలిపింది. పగలు కాస్త ఎండగా ఉన్నప్పటికీ రాత్రి చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా రానున్న ఐదు

మిగతా 5లో..



### నేడు అసెంబ్లీ

**హైదరాబాద్, డిసెంబర్ 29 (వార్త వేదిక సూర్య):** మన రాష్ట్ర శాసనసభ సోమవారం(డిసెంబర్ 30) ఉదయం 10 గంటలకు ప్రత్యేకంగా సమావేశమవుతోంది. మాజీ ప్ర ధాన మంత్రి మన్మోహన్‌సింగ్‌కు శాసనసభ ఘనంగా నివాళులర్పించడం కోసం సోమవారం ప్రత్యేకంగా సమావేశమవుతుంది. మన్మోహన్ సింగ్ మృతిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. ఆచార్యునిగా, ఆర్థికవేత్తగా, యుజిసి చైర్మన్‌గా, ఆర్‌బిఐ గవర్నర్‌గా, ప్ర ణాళికా మండలి ఉపాధ్యక్షునిగా, దేశ ఆర్థిక మం త్రిగా, ప్రధానమంత్రిగా ఆయన దేశానికి చేసిన సేవలను సిఎం పేర్కొననున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రధానిగా మన్మోహన్ సింగ్ అందించిన సహకారంపైనా చర్చించి ఆయన మృతికి సంతాపం తెలియజేయనున్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ మృతి చెందిన నేపథ్యంలో రాష్ట్రంలో ఏడు రోజులు సంతాప దినాలను పాటించాలని ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సంతాపదినాల్లోనే శాసనసభ సమావేశం పెట్టి శ్రద్ధాంజలి ఘటించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది.

మిగతా 5లో..

## తెలంగాణలో నేరాల రేటు ఆందోళన కలిగిస్తోంది

- నేరాలు కాంగ్రెస్ సర్కార్ వైఫల్యానికి నిదర్శనం
- పోలీసులే ప్రాణాలు తీసుకోవడం విచారకరం
- మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, డిసెంబర్ 29 (వార్త వేదిక సూర్య):** గత ఏడాదితో పోలిస్తే.. తెలంగాణలో నేరాలరేటు 22.5% పెరగడం ఆందోళనకరమని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు పెరగడం బాధాకరమన్నారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఎక్స్‌లో పలు వ్యాఖ్యలు చేశారు. నేరాల సంఖ్య పెరగడం కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి నిదర్శనమన్నారు. "అత్యాచార కేసులు 28.9% పెరిగాయి. ఏడాదిలో 2,945 అత్యాచారం కేసులు నమోదయ్యాయి. అంటే.. రోజుకు సగటున 8 కేసులు. 82 శాతం అపహరణ కేసులు బాలికలకు సంబంధించినవి కావడం ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటు. కాంగ్రెస్ పాలనలో మహిళలకు భద్రత లేదని ఈ గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి" అని వ్యాఖ్యానించారు. నాలుగు నెలల క్రితం అంబర్‌పేటలో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ గంగారెడ్డి, ఆయన భార్య హత్య కేసు ఇంకా పరిష్కృతమవ్వలేదని ఆరోపించారు. ఆర్నెల్ల క్రితం బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి హత్య కేసులోనూ నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. "163కు పైగా కీలక కేసుల్లో పరిష్కారమే లేదు. రూ.10 కోట్ల విలువైన

మిగతా 5లో..

## 179 మంది
# దుర్మరణం




- దక్షిణ కొరియాలోని మువాన్ విమానాశ్రయంలో దుర్ఘటన రన్‌వేపై నుంచి జారి గోడను
- ఢీకొట్టిన విమానం ఎగిసిన అగ్నికీలలు.. గుర్తుపట్టలేని స్థితిలో మృతదేహాలు ల్యాండింగ్
- గేర్‌లో లోపమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించిన అధికారులు

**సియోల్:** దక్షిణ కొరియా దేశ చరిత్రలో నే అత్యంత ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 179 మంది దుర్మరణం చెందారు. మరో ఇద్ద రు ప్రాణాలతో బయటపడ్డారు. వీరిద్ద రూ విమాన సిబ్బంది. మృతుల్లో 83 మంది మహిళలు, 82మంది పురుషులు ఉన్నారు. మరో 11 మృతదేహాలు పూర్తి గా కాలిపోయిన స్థితిలో ఉండడంతో గు ర్తుపట్టడానికి

మిగతా 5లో..

## నేడు నల్లగొండలో జరిగే సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయాలి


**- పల్లె శేఖర్ రెడ్డి**



**చౌటుప్పల్, డిసెంబర్ 29 (వార్త వేదిక సూర్య):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 30వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు నల్లగొండలోని ఎన్జీ కాలేజీ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ చౌటుప్పల్ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి కోరారు. చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో శేఖర్ రెడ్డి మాట్లా డుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 2024 డిసెంబర్ 26 నాటికి 100వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా నల్లగొండలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి తదితర నాయకులు హాజరవుతున్నందున సిపిఐ 100 వసంతాల ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని శేఖర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు పిల్లి శంకర్, టంగుటూరి రాములు, నీల బిక్షపతి, దాసరి అంజయ్య, దాసరి కృష్ణ, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి

**- సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి**



**చౌటుప్పల్, డిసెంబర్ 29 (వార్త వేదిక సూర్య):** రైతుల సంక్షేమ లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లుగా చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి తెలిపారు. ఆదివారం సంఘ భవనంలో జరిగిన సింగిల్ విండో సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంఘం లావాదేవీలు, ఓరి ధాన్యం కొనుగోలు వివరాలను సంఘం కార్యదర్శి వై రమేష్ చదివి వినిపించగా సభ్యులు ఆమోదించారు. సంఘం గోదాంపై రైతుల సమావేశ మందిరం, సంఘం కార్యాలయంలో నిర్మించాలని సమావేశంలో తీర్మానించారు.

సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను సంఘం చైర్మన్ దామోదర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ సంఘం ద్వారా వివిధ గ్రామాలలో 12 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 1486 మంది రైతుల నుండి 1,37,023 క్వింటాళ్ల వరి ధాన్యమును కొనుగోలుచేసి హార్ట్ డబ్బులను ఆన్ లైన్ ద్వారా రైతుల ఖాతాలలో జమ చేసినట్లుగా తెలిపారు.

సంఘంలో రైతులకు అవసరమైన అన్ని రకాల రసాయన ఎరువులు అందుబాటులో ఉన్నాయని, కావలసినవారు ఉపయోగించు కోవాలని చైర్మన్ దామోదర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు చెన్నగోని అంజయ్య గౌడ్, డైరెక్టర్లు గుండెబోయిన రూపమ్మ మల్లయ్య, దూర్క కృష్ణ, పబ్బతి వెంకటేశం, దొడ్డి శ్రీశైలం, దుబ్బాక శశిధర్ రెడ్డి, బాతరాజు సాయిలు, పానుగోతు సూర, దొడీ బాలరాజు, సంఘం కార్యదర్శి వై రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ ఆర్థిక సహాయం అందజేత

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 29 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రానికి చెందిన S.K. జానీ గారి భార్య నిన్న అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని స్ఫూర్తి కళాశాలల చైర్మన్ రాపర్తి సురేష్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో B.R.S గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ భిక్షం లారీ భిక్షం బిఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి గాలయ్య జక్కిడి యాద్ రెడ్డి ఉప్పల శీను చిలివేరు వెంకులు ఏర్పు అంజమ్మ ఉష ఎడ్ల సత్తయ్య బొడ్డుపల్లి బిక్షం ఉప్పల ఆంజనేయులు రాపర్తి కరుణాకర్ సోయిన బోయిన చందు పేర రమేషా చిలువేరు శేఖర్ ఓరుగంటి లింగస్వామి మరియుస్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోలోజు జంగయ్య చారి మరణం తీరని లోటు

**పదివేల ఆర్థిక సహాయం అందజేసిన 1995-96 పూర్వ విద్యార్థుల**

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 29 (వార్త వేదిక సూర్య):**
మండల కేంద్రంలోని పోలోజు జంగయ్య చారి అనారోగ్య కారణాల వల్లన తుది శ్వాస విడిచారు ఇది తెలుసుకున్న 1995-96 పూర్వ విద్యార్థులు స్నేహ యూత్ ఆధ్వర్యంలో



వారి కుటుంబానికి పదివేల రూపాయలను ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ మారగోని వెంకటేశం ఉప్పల లింగస్వామి ఎండి అజహార్ పెద్దగోని వెంకటేశం పాక సత్యం మేంగ రమేష్ భాస్కర్ రాసాల యాదయ్య వెంకటేశం ఆర్.బి రాములు రేవనపల్లి యాదగిరి జక్కడి సుదర్శన్ రెడ్డి మేకని మల్లేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

## మిత్రురాలికి పితృవియోగం

**బాల్య మిత్రుల భరోసా, 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత**

**గుండల, డిసెంబర్ 29 (వార్త వేదిక సూర్య):**
ఆదివారం సుద్దాల గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కళాకారుడు గడ్డమీది నర్సయ్య గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల కాలంలో మరణించడంతో తీవ్ర శోకసముద్రంలో మునిగిన కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని కల్పించి వారి యొక్క తండ్రి ఆత్మకు శాంతి కలగాలని కోరుకొని



కుటుంబానికి హార్దిక సహాయం అందజేశారు. బాల్యమిత్రుడు కాగా గడ్డమీది నర్సయ్య గౌడ్ చిన్న కూతురు రోజా స్నేహితులు స్పందించి కుటుంబాన్ని పరామర్శించి వారి నివాసంలో నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు బారసాతో పాటు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాల్యమిత్రులు మాట్లాడుతూ ఇంటి పెద్ద దిక్కు తండ్రి కోల్పోయిన కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించి వారి తండ్రి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది నర్సయ్య గౌడ్ చిన్న కుమార్తె రోజా యొక్క బాల్యమిత్రులు యమగాని బాలకృష్ణ బత్తిని బాలకృష్ణ తోటకూరి రమేష్ యమగాని నరేష్ మిరాల మధు యమగాని సురేష్ గూడ యాకు కళ్లెం ప్రవీణ్ గడ్డమీది రాజు గడ్డ మీది బాలకృష్ణ గడ్డమీది పరశురాములు తదితరులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.

## బాలకృష్ణ గురుస్వామిని పరామర్శించిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

**చౌటుప్పల్ డిసెంబర్ 29 (వార్తా వేదిక సూర్య):** గోవు రక్షణకై కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేస్తూ చౌటుప్పల్ లో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న బాలకృష్ణ గురుస్వామిని ఆదివారం భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ పరామర్శించారు. బాలకృష్ణ గురుస్వామి తొందరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశా యాదవ్, ఉడుగు వెంకటేశం గౌడ్, కాసుల వెంకటేశం గౌడ్, మునగాల రాజశేఖర్ రెడ్డి, ఉష్కావుల నాగరాజు, పబ్బు వంశీ, చేకూరి వెంకటేశం, కొండూరు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# మిర్చి రైతుకు నష్టాల ఘాటు!

**భారీగా పడిపోయిన ధరలు**
**ఇప్పటికే కోటి బస్తాలు కోల్డ్ స్టోరేజీల్లో**
**గతేడాది రూ.23 వేల వరకు పలికిన ధర**
**ఈసారి క్వింటా 12 వేల నుంచి 16 వేలే..**
**విదేశాలకు ఎగుమతులు తగ్గడమే కారణం**



**కొమ్మాయిపల్లి, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య): ఆదివారం** కొమ్మాయి పల్లి మిర్చి రైతులను నష్టాల ఘాటు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఎర్ర బంగారం ధరలు నేలచూపులతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రకృతి ఒడిదొడుకులను ఎదుర్కొని పంట సాగు చేస్తే చివరికి నష్టాలే మిగులుతున్నాయని వాపోతున్నారు. గతేడాది ఇదే నెలలో గరిష్ఠంగా రూ.23 వేల ధర పలికిన ఎండు మిర్చి, ప్రస్తుతం రూ.16 వేలు కూడా దాటడం లేదు. క్వింటాల్ మిర్చికి రూ.7 వేల వరకు నష్టాలతో అమ్ముకోవాల్సిన దుస్థితి. గతేడాదే తక్కువ ధరలు వచ్చాయని కోటి బస్తాలకు పైగా మిర్చిని కోల్డ్‌స్టోరేజీల్లో రైతులు నిల్వ చేశారు. ఇప్పుడు గతం కంటే ధరలు పతనం కావటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. విదేశీ మార్కెట్‌కు మిర్చి ఎగుమతులు తగ్గటంతోనే ధరలు పతనమవుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2020-22 మధ్యకాలంలో మిర్చికి మంచి ధరలు పలకడంతో చాలా మంది రైతులు పత్తిని కాదని మరీ మిర్చి వైపు మొగ్గు చూపారు.కొమ్మయి పల్లి రైతు శ్రీనివాస్ అత్యధికంగా మిర్చి సాగు చేస్తున్నారు.

అయితే ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని మిర్చిని పండించటం ఒక ఎత్తయితే.. ఆరబోసి, ఎండబెట్టడం మరో ఎత్తు.. ఇంతా చేసి మార్కెట్‌కు తీసుకెళ్తే ఆశించిన ధర దక్కడం లేదు. గతేడాది ఆశించిన స్థాయిలో ధరలు లభించకపోవటంతో నష్టాల్లో కూరుకుపోయిన రైతులకు.. ఈ ఏడాది కూడా ఎర్ర బంగారం ధరలు పడిపోతుండటం గోరు చుట్టుపై రోకలి పోటులా మారింది. కొత్త మిర్చి ఇప్పుడిప్పుడే మార్కెట్‌లోకి వస్తుండగా.. రైతులు ఎక్కువ సాగు చేసే తేజ రకం మిర్చికి రూ.12 వేల నుంచి రూ.16 వేల వరకు.. వండర్ హాట్ మిర్చికి రూ.11 వేల నుంచి రూ.14 వేల మధ్య ధరలున్నాయి. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే తేజ రకం మిర్చికి క్వింటాలుకు రూ.7 వేల వరకు, వండర్‌హాట్ రకానికి రూ.14వేల వరకు ధరలు తగ్గినట్టుగా మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఇటు గతేడాది కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్న ఏసీ మిర్చికి అదే స్థాయిలో ధరలు తగ్గాయి మార్కెట్‌లోనే సుమారు 25 లక్షల బస్తాలను నిల్వ చేయగా, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ధరల పతనంతో పాటు కోల్‌స్టోరేజీల్లో నిల్వకు బస్తాకు రూ.150 నుంచి రూ.300 వరకు చెల్లించటం అదనపు భారంగా మారిందని వాపోతున్నారు.

**ఎగుమతులు లేకనే..**

మిర్చి ధరల పతనానికి విదేశాలకు ఎగుమతులు తగ్గడమే ప్రధాన కారణమని అధికారులు చెబుతున్నారు. రెండేళ్ల క్రితం మిర్చికి మంచి ధరలు రావటంతో తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా మిర్చి సాగు విస్తీర్ణం పెరిగిందని.. అయితే అదే స్థాయిలో ఎగుమతులు లేవంటున్నారు. మిర్చి ఎగుమతుల్లో 70 శాతం చైనా, శ్రీలంక, థాయ్‌లాండ్ దేశాలకేనన్నారు. శ్రీలంకలో నెలకొన్న ఆర్థిక పరిస్థితుల్లో ఎగుమతులపై ప్రభావం పడిందని.. అలాగే చైనాకు కూడా భారీగా ఎగుమతులు తగ్గటంతో ధరల పతనానికి దారి తీసిందని అంటున్నారు. ఈ కార్యక్రమంలో భూక్య శీను బుక్య రాజు రమేష్ కిషన్ వాసుఎలా లింగం యమగాని నరసింహ గౌడ్ రైతులు పాల్గొన్నారు.

# మన బతుకులు మారాలంటే రాజన్నకు మంత్రి పదవి రావాలి

**- బాత్క శేఖర్ యాదవ్ అధ్యక్షులు**

**సంస్థాన్ నారాయణపురం (వార్తా వేదిక సూర్య):** నెర్రెలు బారిన నేలపై పుడమి తల్లి పులకరించే విధంగా పచ్చని పంటలతో కళకళలాడే వ్యవసాయ సాగు భూములుగా మార్చేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నటువంటి మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సాగునీటి కోసం ఎనలేని ప్రయత్నం చేస్తున్నారని అల్లం దేవి చెరువు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క శేఖర్ యాదవ్ అన్నారు

దేశానికి అన్నం పెట్టే అన్నదాతకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటూ రైతుల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ 140 సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్రజల ఆధార అభిమానాలు పొందుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా సరైన సమన్వయం చేస్తూ ముందుకు సాగుతుంది మునుగోడు నియోజకవర్గం లోని ప్రతి పల్లెకు బస్సులు నడిచే



విధంగా బాధ్యత కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తీసుకొని గ్రామాలలో బస్సులు ఏర్పాటు చేసిన ఘనత రాజ్ గోపాల్ రెడ్డి దక్కింది స్థానిక సంస్థ ఎలక్షన్లలో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి బహుమతిగా ఇస్తామని అన్నారు మునుగోడు నియోజకవర్గం నుండి మంత్రి పదవి స్థానంలో మొదటి ప్రాధాన్యతగా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారికి మంత్రివర్గంలో స్థానాన్ని కల్పిస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పై పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు

ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఆరు గ్యారంటీల పథకాన్ని అమలు చేయడంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న ఏకైక లక్ష్యంతో ముందుకు సాగుతుంది కాంగ్రెస్ పార్టీ

గత ప్రభుత్వంలో ప్రాజెక్టుల పేరున కాలయాపన చేసి రైతులకు సకాలంలో నీరు అందించకపోవడం ద్వారా అనేక మంది రైతులు గిట్టుబాటు ధర లేక సరైన సమయంలో వర్షాలు రాక పండించిన పంటకు దళారుల చేతుల్లో మోసపోయి పెట్టిన పెట్టుబడి వెళ్లకుండా ఎంతో మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు

గాడిదప్పిన ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు ప్రజల ఆశలను నిర్వీర్యం చేయకుండా అభివృద్ధి ధ్యేయంగా ముందుకు అడుగులేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ కు ప్రజలు సహకరిస్తున్నారని తెలిపారు

పేద మధ్య తరగతి ప్రజలు విద్యుత్ బిల్లు కూడా చెల్లించ లేనటువంటి పరిస్థితుల్లో ఉన్నప్పటికీ వారు కష్టాలను వారి కన్నీళ్లను చూసి ఉచిత విద్యుత్తు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 కే సబ్సిడీపై గ్యాస్ ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ ది భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందే దిశలో దేశంలోనే అగ్రస్థాయిలో నిలిచే విధంగా తెలంగాణ రాష్ట్రం ఉండబోతుంది మేధావులు విద్యార్థులు యువకులు ప్రతి ఒక్కరూ అభివృద్ధి వైపు ఆకాంక్షిస్తున్నారు మునుగోడు నియోజకవర్గంలోని శివన్నగూడెం ప్రాజెక్టును పూర్తి చేసి ఇబ్రహీంపట్నం చెరువులోకి నింపినట్లైతే రాచకొండలో ఉన్న 24 చెరువులకు నీరు అందించే కార్యక్రమం అతి త్వరలో రాజగోపాల్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధ్యక్షులు బాత్క, శేఖర్ యాదవ్ తెలిపారు.





# విజయ్ జెబి ఇన్ఫ్రా ఆధ్వర్యంలో నూతన వెంచర్ ప్రారంభం

**222 ఎకరాల మెగా వెంచర్ ప్రారంభం**
**ఔటర్ రింగ్ రోడ్డు, రామోజీ ఫిలిం సిటీ దగ్గరలో జెబి టెర్రా గ్రీన్హిల్స్ వెంచర్**
**అన్ని ప్రభుత్వ అనుమతులతో కూడుకున్న వెంచర్ ప్రారంభోత్సవం**

**చౌటుప్పల్, డిసెంబర్ 29 వార్త వేదిక సూర్య:**
ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ మరొక సరికొత్త వెంచర్ ను చౌటుప్పల్ మండలంలోని తూప్రాన్ పేటలో ఆదివారం సరికొత్త హంగులతో అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. చైర్మన్,సీఎండీ చింతిరెడ్డి విజయ్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం రిబ్బన్ కట్ చేసి ఆఫీస్ ప్రారంభించారు అనంతరం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో విజయ్ జెబి ఇన్ఫ్రా సరికొత్త సంచలనలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని తెలిపారు.

కష్టమర్ల మన్నలను చురకొని అతి తక్కువ కాలంలో అగ్రగామిగా మా సంస్థ నిలిచిందని అన్నారు. తూప్రాన్ పేటలో జేబీ టెర్రగ్రీనిహిల్స్ వెంచర్ అద్భుతం సృష్టించబోతుందని అన్నారు. రామోజీ ఫిలిం సిటీకి దగ్గర్లో ,విజయవాడ హైవేకు అనుకొని ఔటర్ రింగ్ రోడ్ నుంచి చాలా తక్కువ దూరంలో ఈ వెంచర్ ఉందని తెలిపారు.



మొత్తం 222 మెగా వెంచర్ ను ఘనంగా లాంచ్ చేశామని తెలిపారు. ఐదు ఎకరాల క్లబ్ రోజున నిర్మిస్తున్నామని అన్నారు. సామాన్య ప్రజలు కూడా సొంతింటి కల నెరవేర్చుకునే విధంగా ధరలు నిర్ణయించామని తెలిపారు.

బ్యాంకు లోన్ కూడా అందుబాటులో ఉందని, కష్టమర్లు అవకాశాన్ని కూడా వినియోగించుకోవచ్చని తెలిపారు. అన్ని ప్రభుత్వ అనుమతులతో కుడుకున్న హెచ్ఎండిఎ ,డీటీసీపీ ,టిస్




రేరా మా సంస్థకు ఉందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ, వాకింగ్ ట్రాక్లను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్స్ అశోక్ రావు, తిరుపతయ్య, అంజి రామ్, బీరప్ప,దయాకర్ రెడ్డి, మార్కెటింగ్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డిటెన్షన్ విధానాన్ని విరమించుకోవాలి

**-ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్**

**చౌటుప్పల్ డిసెంబర్ 29 వార్తా వేదిక సూర్య:** 5,8 తరగతులలో డిటెన్షన్ విధానాలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వాళ్ళ డ్రాపౌట్స్ పెరుగుతుందని,పెదపిల్లలు ప్రభుత్వ పాఠశాలకు నష్టపోతారని ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ డిమాండ్ చేశారు... ఆదివారం చౌటుప్పల్ మండలంలోని చిన్న కొందూరు గ్రామంలో ఎస్ఎఫ్ఐ చిన్న కొందూరు గ్రామ కార్యదర్శి చింతల మణికంఠ అధ్యక్షతన పిక్నిక్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ప్రారంభ సూచికంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు కలిగిన జండాను గ్రామ శాఖ అధ్యక్షులు చిమకన్ల కిషోర్ ఆవిష్కరించడం జరిగింది, అనంతరం మహనీయులకు నివాళులర్పించి , పిక్నిక్ ఉద్దేశించి వారు మాట్లాడుతూ.... స్వాతంత్రం వచ్చి 63 సంవత్సరాల తర్వాత 2009 విద్యాహక్కు చట్టాన్ని తెచ్చారని, ఎనిమిదో తరగతి వరకు ఫెయిల్ చేయరాదని నిబంధన సెక్షన్ 16లో ఉండి , డి టెన్షన్ కోసం విద్యాహక్కు చట్టాన్ని మార్చి, ప్రైవేటు కార్పోరేటర్లకు చదువును అమ్మివేసి పేదలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ విద్యను అందకుండా దూరం చేయాలి, ఇప్పటికీ దేశంలో ఉన్నత చదువులు చదివేవారు 23%లో 11% ఎస్సీలు ఏడు శాతం ఎస్టీలు ఉన్నారు,దేశ అక్షరాస్యత 74 శాతం వుందని ఈ నిర్ణయం వల్ల డ్రాపౌట్స్ పెరుగుతుందని, బాలికల విద్య మరింత దిగజారు తుందని, బాల్య వివాహాలు పెరుగుతాయని,5,8 తరగతుల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు డ్రాప్ అవుట్ అయ్యి,బాలకార్మికులు మారడం జరుగుతుందని, విద్య అనేది విద్యార్థి యొక్క సంపూర్ణ హక్కు అభివృద్ధి చేసేలా ఉండాలి తప్ప సంవత్సరం చివర్లో వచ్చే పరీక్షలు గ్రేడ్లు వల్ల విద్యార్థులు మానసికంగా కొలవడం సరైనది కాదు"అధ్యయనం , పోరాటం" నినాదాలతో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం రాజీలేని పోరాటాలను కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నిర్వహిస్తుంది.అందుకే జె ఎన్ యు నుండి





హెచ్ సి యు వరకు స్టూడెంట్స్ ఎన్నికలలో విజయం సాధిస్తుందని అన్నారు,రాష్ట్ర విద్యారంగానికి తక్షణమే మంత్రిని నియమించాలి, రాష్ట్రంలో రోజు రోజుకు విద్యారంగం దివాళా తీస్తుంది ఫుడ్ ఫాయిజన్ ఘటనలు, గురుకులాల్లో అనేక సమస్యలు బయటకు వచ్చిన వాటిని ప్రభుత్వం పెడ చెవిన పెడుతుంది. పెండింగ్ స్కాలర్ షిప్స్ విడుదల లేదు, కెజిబివి,సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు వారి డిమాండ్స్ తక్షణమే పరిష్కారం చేయాలి. సంక్షేమ వసతిగృహాల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బిచింతల శివ లావుడియా రాజు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూరుగు కృష్ణారెడ్డి మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు చింతల సుదర్శన్ మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు కృష్ణ ఐద్వా మండల కమిటీ సభ్యులు చెరుకు లక్ష్మమ్మ గారు వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యురాలు రాబోతు పద్మ గ్రామ నాయకులు నందు మహేష్, జయంతు నరసింహ సిద్దు అభినవ్ భాను రాజు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూసెన్స్ చేసేవారికి పోలీస్ వారి హెచ్చరిక

**నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు**

**గుండాల మండల ప్రజలకు ఏస్ ఐ సైదులు విజ్ఞప్తి**

**గుండల, డిసెంబర్ 29 (వార్త వేదిక సూర్య):** ఆదివారం పోలీసు శాఖ తరుపున పౌరులందరికి, ముందస్తు నూతన సంవత్సర హార్దిక శుభాకాంక్షలు.న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ శాఖ ప్రజలందరికీ ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నది. నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా (ఒకసారి పాత వార్తలను చూడండి) అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము.

- ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైకులు, కార్లను ఇస్తే..వారు ఆ వాహనాలను వేగంగా, నిర్లక్ష్యంగా లేక మద్యం, మత్తులో నడపడం వలన ప్రమాదాలు జరిగి జరిగే అవకాశం ఉంది.



కావున ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, సాధ్య మైనంత వరకు పిల్లలను కట్టడి చేసుకొవాలి.

- న్యూ ఇయర్ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు, అతివేగం/ప్రమాదకరంగా వాహనాలు నడిపే వారు, త్రిబుల్ రైడింగ్ నడిపే వారి కొరకు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది. న్యూసెన్స్ చేసే వారిపై చర్యలు తీసుకోబడును.
- 31వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులను అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమ వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంట లోపు పూర్తిచేసుకుని తమ తమ ఇళ్లకు వెళ్లాలని కోరుచున్నాము.
- అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా, లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుంది. నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంతున్నామని తెలిపారు.

# ఐఎన్‌టియుసి చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడుగా ముత్యాల గణేష్ కుమార్

**చౌటుప్పల్ డిసెంబర్ 29 వార్తావేదిక సూర్య**
చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ స్మారక భవనంలో INTUC చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడిగా ముత్యాల గణేష్ కుమార్ ను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలు మేరకు జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి నాయకత్వంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రగాని నాగన్న గౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోయ రామచంద్రం నాయకత్వంలో మున్సిపాలిటీ పరిధిలో INTUC కార్మిక సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి బ్లాక్ ఐఎన్టీయూసీ అధ్యక్షులు సామకూర రాజయ్య, ముత్యాల గణేష్ కుమార్ అధ్యక్షునిగా నియామక పత్రం ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ మాజీ అధ్యక్షులు పెద్దగొని రమేష్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చింతల సాయిలు గారు, మాజీ చౌటుప్పల వార్డ్ మెంబర్ ఎస్ కే జానీ బాబు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు ఎండి ఆరిఫ్కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు



ఆవుల యేసు యాదవ్, INTUC మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు షేక్ బడే సాబ్, INTUC చౌటుప్పల్ మండలం అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, కంచర్ల జంగయ్య , వీరమల్ల సత్తయ్య , దోనకొండ కృష్ణ , సుక్క మని చరణ్, జనార్ధన్, ఎండి హనీఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ యొక్క నియామకానికి సహకరించిన పెద్దలందరికీ కూడా



ముత్యాల గణేష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గణేష్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ యొక్క పదవిని అప్పచెప్పినందుకు ఈ పదవికి న్యాయం చేస్తానని, ఐఎన్‌టియు సి కార్మిక విభాగాన్ని, సంఘాన్ని బలోపేతం చేస్తానని, కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తానని తెలియజేశారు.



# జనవరి 10న ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

**- వేద పండితులు వేపా నర్శింహమూర్తి**


**సుద్దాల, వార్త వేదిక సూర్య డిసెంబర్ 29:** ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు పిలుపు. సుద్దాల గ్రామంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పూజారి వేపా నర్శింహమూర్తి మరియు సభ్యులు, అంగరంగ జరిగే పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భక్తులను ఆహ్వానించారు. ప్రతి ఏట నిర్వహించే ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో దైవమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు మరియు ఆరాధనలు, సహస్ర ఫల వ్రత పుష్ప కళాభిషేకం, లక్ష్మీ సహస్రనామ శివజప యజ్ఞం, స్వామి యొక్క పవిత్ర నామం భక్తులకు ఆధ్యాత్మిక శాంతి, భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యం కోసం విశిష్ట కార్యక్రమలు, భక్తి గీతాలతో మంత్ర ముగ్ధమైన వాతావరణం వంటి విశిష్ట సేవలు ఉంటాయని పేర్కొన్నారు. భక్తులంతా కృపారసానందం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులందరికీ పిలుపునిస్తూ, ఈ పవిత్ర సందర్భంలో పెద్ద ఎత్తున పాల్గొని దైవానుగ్రహం పొందాలని ఆకాంక్షించారు.

విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

# దొడ్డి కొమురయ్యని యువత ఆదర్శంగా తీసుకోవాలి

**టిఎస్‌సివి రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది నర్రి స్వామి**

**సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 29 (వార్త వేదిక సూర్య):** మండలలోని మల్లారెడ్డి గూడెం గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి అతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు. నర్రి స్వామి కురుమ పాల్గొని మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య మొట్టమొదటి తెలంగాణ తొలి అమరుడు వారి యొక్క త్యాగఫలమే నేటి తెలంగాణ మల్లారెడ్డి గూడెం గ్రామంలో దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరం తెలంగాణ జనాభాలో 50 లక్షల కురుమలున్న సామాజిక వర్గం నుంచి చట్టజబల్లో ప్రాతినిథ్యం ఊహించే వరకు ప్రతి ఒక్క కురుమ కంకణ బద్ధులై పని చేయాలని యువత దొడ్డి కొమురయ ని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొరిగే నరసింహ, మల్లారెడ్డిగూడెం కురుమ సంఘం నాయకులు , దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు అనేకమంది



కురుమ కుల అభిమానులు, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు, ప్రజలందరూ పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో ర్యాలీ నిర్వహించిన భవన నిర్మాణ కార్మికులు



**చౌటుప్పల్, డిసెంబర్ 29 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ లో భవన నిర్మాణ కార్మిక సంఘం స్థాపించి 30 వసంతాలు పూర్తిచేసుకుని 31వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆదివారం మున్సిపాలిటీలోని తంగడపల్లి, లక్కారం తదితర గ్రామాలకు చెందిన భవన నిర్మాణ కార్మికులు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అమరులైన కార్మిక నేతలకు నివాళులర్పించారు.

కార్మికుల సంక్షేమం కోసం పాటుపడిన నాయకులను గుర్తు చేసుకున్నారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా సంఘం సభ్యులు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సంఘం మున్సిపల్ అధ్యక్షుడు గుణమోని రాములు, ప్రధాన కార్యదర్శి కలకుంట్ల శివకుమార్, లక్కారం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లందగిరి వెంకటయ్య, లందగిరి యాదయ్య, తంగడపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎర్నం శ్రీనివాస్,జువ్వి యాదయ్య పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# గడ్డం కృష్ణ కత్తిస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల పడిపూజ

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 29 (వార్త వేదిక సూర్య):** అతి పవిత్రమైన అయ్యప్ప స్వాములు పడిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షతో అయ్యప్ప స్వామి ఆరాధన చేస్తూ పూజలు నిర్వహించారు. దీప దాప నైవేద్యాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది ఈ అభిషేక కార్యక్రమంలో గురు స్వాములు కన్య స్వాములు ఉత్సాహభరితంగా ఆటపాటలతో అందరినీ ఆకట్టుకునే విధంగా సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు . ఈ సందర్భంగా అన్నదాన ప్రభువులు గడ్డం సైదులు సతీమణి రాణి గార్ల కుటుంబ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు నవీన్ ప్రభు కత్తి స్వామి గడ్డం కృష్ణ దంపతులు గడ్డం లక్ష్మయ్య సుగుణమ్మ శేఖర్ శ్రీకాంత్ యాదయ్య రవి బొమ్మ లక్ష్మయ్య ఖమ్మం రాములు బొమ్మ లింగస్వామి. ఊదరి నరేష్ గోసుకొండ జోగు చంద్రయ్య. రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితురాలిని పరామర్శించిన మాజీ ఎంపీపీ

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 29 (వార్త వేదిక సూర్య):**
గత వారం రోజులక్రితం కారు ప్రమాదం లో గాయపడిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిలుకూరి అంజయ్య కుమార్తె కందగట్ల మల్లేశ్వరిని పరామర్శించిన



మండల పరిషత్ మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుకోనారు. మనో ధైర్యం కోల్పోకుండా ఆత్మస్థైర్యంతో నిలవాలని ధైర్యం ఇచ్చారు మనసున్న మంచి వారికే కష్టాలు కన్నీళ్లు ఎదురవుతాయి వాటిని జయించుకుంటూ ముందుకు సాగిపోవడమే మన కర్తవ్యం ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడకుండా తనపై తాను నిలబడాలని ధైర్యం ఇచ్చారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుకూరి అంజయ్య, కాంగ్రెస్ నాయకులు సింగం కృష్ణ, చిలుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామియే.. శరణం అయ్యప్ప

**మహాపాదయాత్రగా బయల్దేరుతున్న ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ మరియు దీక్షాపరులు**

**ఆలేరు , డిసెంబర్ 29 (వార్త వేదిక సూర్య):**
ఆదివారం జిల్లాలో మొదలైన అయ్యప్పల సందడి ఎన్నెన్ని నామాలో అయ్యప్ప స్వామి ఎన్నెన్ని నియమాలో. శరణం అయ్యప్ప, కన్నిమూల గణపతిని వేడుకొని స్వామి కార్తీక మాసంలో మాలలు వేసుకుంటిమి.హరిహరసుతునే శరణం అయ్యప్ప.. అంటూ మాలధారులు అయ్యప్పస్వామిని కొలవనున్నారు. తలపై ఇరుముడితో, మండల దీక్షతో శబరిమలకు లక్షలాది మంది భక్తులు సాగిపోయే



కాలం మొదలైంది. యాదాద్రి జిల్లా నుంచి మహాపాదయాత్రలు మొదలయ్యాయి. గుండాల నుంచి ఇప్పటికే 50 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడులతో పాదయాత్రగా బయల్దేరి వెళ్లారు. దట్టమైన అరణ్యంలో... అంబరాన్ని చుంబించే పర్వతాల మీదుగా సాగే ఆ యాత్ర ఓ ఆధ్యాత్మిక ఘట్టం. జిల్లా నుంచి అయ్యప్ప స్వాములు కాలినడకన 1400 కిలోమీర్ల దూరం ఇరుముడితో ఏటా పాదయాత్ర చేస్తున్నారు. అయ్యప్పల సందడి సంక్రాంతి రోజున శబరి మలలో జ్యోతి దర్శనం వరకు కనిపిస్తుంది. ఈ కార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**రామన్నపేట, డిసెంబర్ 29 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామాని చెందిన కాంగ్రెసు సీనియర్ నాయకులు నీలం బాపూరావు చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. సమాచారం తెలిసిన వెంటనే ఫోన్ కాల్ ద్వారా ఆ కుటుంబాన్ని పరామర్శించి అక్కడికి ఆదివారము టీం ని పంపించి వారి యొక్క కుటుంబ సభ్యులకి, AJR ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి



సహకారంతో రూ.5000 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపరాజుపల్లి గ్రామ ప్రముఖులు, టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





## ఘనంగా అభిలాష్ నాయక్ జన్మదిన వేడుకలు

**దేవరకొండ డిసెంబర్ 29 న్యూస్ (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం చందంపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి రాథోడ్ ఆధ్వర్యంలో పోలేపల్లి స్టేజి వద్ద ఆదివారం నాడు ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బద్య నాయక్, మాజీ కో-అప్షన్ సభ్యులు సాదిక్, మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు లోకసాని మన్మధ రెడ్డి, మాజీ సర్పంచ్ లు మల్లారెడ్డి, కొర్ర రమేష్ నాయక్, మాజీ ఎంపీటీసీ లు శేఖర్ యాదవ్, కుమార్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లా రవీందర్ రెడ్డి, ఎడ్ల రాములు, రవీందర్ నాయక్, పగిలా శ్రీను, హరిబాబు నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శుభాష్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రెడ్డి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మధు నాయక్, కుమార్ నాయక్, భాస్కర్ యాదవ్ తదిరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శాసనమండలి చైర్మన్‌ను కలిసిన కొండమల్లేపల్లి బంజారా సేవా సంఘం నాయకులు

**దేవరకొండ డిసెంబర్ 29 న్యూస్ (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం లోని కొండమల్లేపల్లి మండల నికి చెందిన బంజారా సేవా సంఘం నాయకులు తెలంగాణ శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా



సుఖేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. గతంలో బంజారా భవన్ కు నిధులు ఇస్తానని ఇచ్చిన హామీనీ వారు గుర్తు చేయగా త్వరలో నిధులు కేటాయించి సమస్యను పరిష్కారం చేస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో కొండ మల్లేపల్లి మండల బంజారా సంఘం అధ్యక్షులు రామావత్ లాలు నాయక్,ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ సురేష్ నాయక్, మాజీ ఎంపీటీసీలు రాణి రాజు నాయక్,జగన్ నాయక్, మాజీ సర్పంచ్లు మదు నాయక్,అనిత రాములు నాయక్, లలిత బీమ్ సింగ్ నాయక్, సీనియర్ నాయకులు బాల్ సింగ్ నాయక్, బాలు నాయక్,పాండు నాయక్,కృష్ణ నాయక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా మొమెంటో అందుకున్న దుడుకు లక్ష్మి నారాయణ

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 29(వార్తా వేదిక సూర్య):**
హైదరాబాద్ లో నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి సదస్సులో ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య



చేతుల మీదుగానల్గొండ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ కు మొమెంటో అందజేసి సత్కరించారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, ,

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 29 (వార్త వేదిక సూర్య):**
భారతదేశ మాజీ ప్రధాని దివంగత నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం ప్రకటిస్తూ జనగాం గ్రామ శాఖ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు




మాట్లాడుతూ భారతదేశానికి డాక్టర్ మన్మోహన్ సింగ్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

భారతదేశం గొప్ప ఆర్థికవేతని కోల్పోవడం జరిగిందని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య మునుగోడు నియోజకవర్గ ఐఎన్టియుసి అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి,గడ్డం వెంకయ్య,ఎర్ర లక్ష్మయ్య,బైకని యాదయ్య ,బైకని ఐలయ్య, బైకని యాదయ్య,మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,గడ్డం రమేష్,యువజన కాంగ్రెస్ నాయకులు బైకనీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలపై హోం మంత్రి రాజీనామా చేయాలి

### వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 29(వార్తా వేదిక సూర్య):**
కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్, ఎన్ డి జిల్లా కమిటీ పార్టీల ఆధ్వర్యంలో డీఈఓ ఆఫీస్ ముందు అంబేద్కర్ విగ్రహం సాక్షిగా నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం లు మాట్లాడుతూ.. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి చట్టాన్ని రాజ్యాంగమును గౌరవించాల్సిన అమిత్ షా అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగ రూపకల్పన చేసిన అంబేద్కర్ను కించపరిచే వ్యాఖ్యలు చేయడానికి ఆయన రాజ్యాంగ పదవిలో ఉండి మాట్లాడడం సిగ్గుచేటని వారన్నారు .

అందుకని హోం మంత్రిత్వ శాఖకు రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి హోం మంత్రిని వెనకేసుకుని అనుచిత మాటల వెనుక ప్రధానమంత్రి నోరు విప్పకుండా రాజ్యాంగ చట్టాల పట్ల ఎలాంటి గౌరవ మర్యాదలు లేకుండా వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. అమిత్ షా వాక్యాలు దేశ ప్రజల 140 కోట్ల మంది ప్రజల మనోభావాలను దెబ్బతీయటమేనని వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి హోం మంత్రి పదవి నుండి బర్త్ రఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్, బిజెపి కలిసి రాజ్యాంగం రద్దు కోసం కుట్రలను తిప్పి కొట్టడానికి ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ రాజ్యాంగం కోసం ప్రజాస్వామ్యం కోసం లౌకికవాదం కోసం ప్రజా పోరాటాల కొనసాగిస్తామని వారు తెలిపారు.

ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఇందుర్ సాగర్ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, సయ్యద్ హాషం, పాలడుగు నాగార్జున, సిహెచ్ లక్ష్మీనారాయణ, పి ప్రభావతి జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, దండంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి నల్పరాజు సైదులు, జిల్లా కమిటీ సభ్యులు మల్ల మహేష్, కొండా అనురాధ, పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ, దండం పెల్లి సరోజ, కోట్ల అశోక్ రెడ్డి, గంజి నాగరాజు, ఊట్కూరు మధుసూదన్ రెడ్డి, కొండా వెంకన్న, పి. సత్యనారాయణ , బొల్లు రవీందర్, భూతమ అరుణకుమారి పాకలింగయ్య, పరిపూర్ణ చారి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నేనావత్ అభిలాష్ నాయక్ జన్మదిన వేడుకలు

**దేవరకొండ, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున స్థానిక చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్యా నాయక్ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులునేనావత్ బాలు నాయక్ కుమారుడు నేనావత్ అభిలాష్ నాయక్ జన్మదిన వేడుకలు ఘణంగా నిర్వహించారు.మండల పరిధిలోని సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో కేకు కట్ చేసి, బాణా సంచా కాల్చి శుభాకాంక్షలు తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ పట్టణం మహిళా అధ్యక్షురాలు తోటపల్లి కళమ్మ,పిఏపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,సీనియర్ నాయకులు కుక్కల గోవర్ధన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,యేకుల సురేష్,మాజీ ఎంపిటిసిలు రామావత్ జగన్నాయక్, ఇస్లావత్ శంకర్ నాయక్,ఎస్సి సెల్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు అందుగుల లింగయ్య,యువజన కాంగ్రెస్ నియోజక వర్గం ప్రధాన కార్యదర్శి యేకుల అంబేద్కర్, కార్యదర్శి కొర్ర నాగరాజు,ఇస్లావత్ సురేష్ నాయక్, వరికుప్పల శ్రీనివాస్,పిఏసిఎస్ కొండమల్లేపల్లి మాజీ వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్,బూడిద మల్లేష్, సుఖ్య నాయక్, బండారు సుధాకర్,బాలు చౌహన్, కొడిదాల వెంకటయ్య, చుండూరు వెంకటేశ్వర్లు, పిల్లి కృష్ణ,యువజన కాంగ్రెస్ కార్యదర్శి కూర సాలయ్య,శివ, శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## దివంగత నేత ధీరావత్ రాగ్యా నాయక్ 23వ వర్ధంతి

**మిర్యాలగూడ డిసెంబర్ 29 (వార్త వేదిక సూర్య):**
మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ మరియు సీనియర్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్ భవన్) నందు వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



అనంతరం కాలినడకన బస్టాండ్ నందు గల వారి విగ్రహం వరకు వెళ్లి వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం బస్టాండ్ నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభించారు,

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన గిరిజన నాయకులు దివంగత నేత స్వర్గీయ శ్రీ రాగ్యా నాయక్ గారి వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించి వారిని స్మరించుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు. వారి రాజకీయ ప్రస్థానం ఎంతోమంది రాబోవు తరాలకు ఆదర్శం అని అన్నారు. ఆ మహానేత ఆశీర్వాదాల తోనే ఎన్నికల సమయంలో వారి స్థూపం నుంచి ప్రారంభించిన సేవ్ కాంగ్రెస్ సేవ్ మిర్యాలగూడ కార్యక్రమం విజయవంతం అయ్యి మన విజయానికి ఒక మెట్టుగా మారింది అని అన్నారు,

వారు మన నుంచి భౌతికంగా దూరమై 23 సంవత్సరాలు పూర్తవుతున్నా వారి సిద్ధాంతాలు, వారి కీర్తి ఇంకా మన అందరిలో సజీవంగానే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాగ్యా నాయక్ గారి అభిమానులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు...

## ధాన్యం కొనుగోలు కేంద్రంలో వృధాగా ఉన్న గోనె సంచులు, ధాన్యంకు సంబంధించిన మిషన్

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 29(వార్తా వేదిక సూర్య):**
రాజుల సొమ్ము రాళ్ళ పాలు అన్నట్లుగా ఉంది నల్గొండ మండలం లోని ఐకెపి సెంటర్లో పరిస్థితి. నల్లగొండ మండలంలోని రెడ్డి కాలనీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్ళు ముగిసినప్పటికీ వేల రూపాయలు





వెచ్చించి కొనుగోలు చేసిన గోనె సంచులను , ధాన్యం కు సంబంధించిన మిషన్‌ను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తీసుకెళ్లకుండా ధాన్యం కొనుగోలు కేంద్రం లోనే వృధాగా వదిలేశారు. ఇలా వేల రూపాయలతో కొనుగోలు చేసిన గోనె సంచులను, ధాన్యంకు సంబంధించిన మిషన్‌ను నిరుపయోగంగా వదిలేయడం ఎంత వరకు సబబని రైతులు ప్రశ్నిస్తున్నారు.




## దళిత ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములుపై అయ్యప్ప స్వాముల దాడిని ఖండిస్తున్నాం

**- అందుగుల సైదులు టీఎస్ ఎంఆర్పీఎస్ చందంపేట మండల అధ్యక్షులు**

**దేవరకొండ, డిసెంబర్ 29(వార్త వేదిక సూర్య):**
ఈనెల 23న రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాలలో మాదిగ జాతి బిడ్డ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు ప్రధానోపాధ్యాయుల పై అయ్యప్ప స్వాముల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా అందుగుల సైదులు మాదిగ ఎమ్మార్పీఎస్ టీఎస్ చందంపేట మండల అధ్యక్షులు మతోన్మాద గుండాలని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మాదిగ ఉద్యోగులపై దాడులు చేస్తే రాష్ట్రమంతా ఉద్యమాలు చెయ్యక తప్పదని ఆయన హెచ్చరించారు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు ఏ దళిత ఉద్యోగుల మీద ఎక్కడ జరగకుండా దాడి చేసిన వారి పై చట్టాపరమైన శిక్ష పడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నాం



## కొండమల్లేపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మాత్ తనిఖీ చేసిన కొండమల్లేపల్లి సిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ డిసెంబర్ 29 న్యూస్ (వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం కొండ మల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం నాడు ఆకస్మిక తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు



సూచించారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా ఉండే ప్రభుత్వం అని ఎలాంటి సమస్యా తలెత్తిన నేరుగా తమకు చెప్పవచ్చు ఆ సమస్య తగిన సమయంలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తా అని రైతులకు సూచించారు...

## ఉపాధ్యాయుడుపై దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలి

**- నల్ల శ్రీకాంత్ జాంభవ్**

**దేవరకొండ డిసెంబర్ 29 న్యూస్ (వార్తా వేదిక సూర్య):**
రోజురోజుకు ఏదో ఒక విధంగా పెరుగుతున్న దళితులపై దాడిని కేంద్ర రాష్ట్రా ప్రభుత్వాలు జరుగుతున్న వాటిపై తగిన చర్యలు తీసుకోవాలి,సోమవారం 23/12/2024 రోజు రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాలలో మాదిగ జాతీ బిడ్డ ప్రధానోపాధ్యాయులు కాంబలపల్లి రాములు పై అయ్యప్ప స్వాముల దాడిని ఖండిస్తూన్నాంఅని ,దాడి చేసిన వారి పై తగిన చట్టపరమైన చర్యలు




తీసుకోవాలి అని,ఎం ఎస్ ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ డిమైండ్ చేశారు, మాదిగ ఉద్యోగులపై దాడులు చేస్తే, రాష్ట్రమంతట రాస్తారోకలు నిర్వహిస్తామని హెచ్చరించారు, భారతదేశంలో దళితులపై అంటరాని మూసుకులో ఇంక దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆయన అన్నారు. ఘటనపై జిల్లా విద్య అధికారి, జిల్లా కలెక్టర్ విచారణ జరిపించాలని, దాడి చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో గణేష్, నల్ల శివ, రాజేష్, రాజు కుమార్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా యువ నాయకులు నేనావత్ అభిలాష్ నాయక్ జన్మదిన వేడుకలు.

**దేవరకొండ డిసెంబర్ 29 న్యూస్ (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ మండల కేంద్రంలో ఆదివారం రోజున దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ మార్కెట్ ఆఫీస్ నందు ఆదివారం నాడు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే నేనావత్



బాలు నాయక్ కుమారుడు నేనావత్ అభిలాష్ నాయక్ జన్మదిన వేడుకలు ఘణంగా దేవరకొండ క్యాంప్ ఆఫీసులో నిర్వహించారు.

మండల పరిధిలోని సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో కేకు కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో పలుమండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, అసెంబ్లీ కమిటీ సభ్యులు , జిల్లా కమిటీ సభ్యులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు



## 'లైలా' వైబ్ ఏంథమ్ క్రేజీ మ్యూజికల్ రైడ్

మాస్ కా దాస్ విశ్వక్సేన్ అప్ కమింగ్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లైలా' వాలంటైన్ డే కానుకగా ఫిబ్రవరి 14, 2025న విడుదల కానుంది. ఈ చిత్రంలో విశ్వక్సేన్ అబ్బాయిగా, అమ్మాయిగా రెండు క్యారెక్టర్స్ పోషించి తన వెర్సటాలిటీ చూపించబోతున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో, షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మించిన ఈ చిత్రం ఇప్పటికే స్ట్రయికింగ్ ఫస్ట్ లుక్ టైటిల్ పోస్టర్‌తో దృష్టిని ఆకర్షించింది. మ్యూజిక్ ప్రమోషన్స్ ని కిక్‌స్టార్ట్ చేస్తూ, మేకర్స్ ఫస్ట్ సింగిల్ సోను మోడల్ వీడియో సాంగ్ విడుదల చేశారు. ఈ పాట విశ్వక్సేన్ పాత్ర, సోను మోడల్‌ను పరిచయం చేస్తుంది. అతని పర్సోనా పై ఒక గ్లింప్స్ అందిస్తుంది.







## 2024లో కంటెంట్‌తో కోట్లు కొల్లగొట్టిన సినిమాలు






2024లో భారతీయ చిత్ర పరిశ్రమలో మలయాళ సినిమాల జోరు కనిపించింది. బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ తో మాలీవుడ్ ఇండస్ట్రీ కళకళలాడిపోయింది. ఓటీటీలోనే కాదు, థియేటర్లలోనూ సత్తా చాటగలమని మలయాళీ ఫిలిం మేకర్స్ ఈ ఏడాది ప్రూవ్ చేశారు. కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలనే సంచలనాలు సృష్టించారు. 500 కోట్లు, 1000 కోట్ల క్లబ్స్ లో చేరిన సినిమాలు లేవు కానీ, బాక్సాఫీస్ వద్ద అందర్నీ అవాక్కయ్యేలా చేసిన సినిమాలు న్నాయి. తక్కువ బడ్జెట్ లో మూవీస్ తీసి, ఎవరూ ఊహించని కలెక్షన్లు సాధించారు. ఈ సినిమాలు మలయాళంలో కాదు, తెలుగులోనూ మంచి ఆదరణ పొందడం విశేషం. "మంజుమ్మెల్ బాయ్స్" మూవీ మాలీవుడ్ ఇండస్ట్రీ రికార్డ్స్ అన్నీ చెరిపేసి సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది. వాస్తవ సంఘటన స్ఫూర్తితో ఎస్. చిదంబరం తెరకెక్కించిన ఈ సర్వైవల్ థ్రిల్లర్.. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి కాసుల వర్షం కురిపించింది. కేవలం 20 కోట్ల బడ్జెట్ ఖర్చు పెట్టి తీస్తే, బాక్సాఫీసు వద్ద 240 కోట్లకు పైగా కలెక్షన్స్ సాధించి సెన్సేషన్ సక్సెస్ అందుకుంది. దీంతో 200ం కోట్ల గ్రాస్ వసూలు చేసిన మొట్టమొదటి మలయాళ చిత్రంగా చరిత్ర సృష్టించింది. తెలుగు, తమిళ భాషల్లోనూ ఈ సినిమాకి మంచి రెస్పాన్స్ వచ్చింది. పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలో నటించిన సర్వైవల్ డ్రామా "ది గోట్ లైఫ్ – ఆడు జీవితం" మంచి విజయం సాధించింది. వాస్తవ ఘటనల ఆధారంగా డైరెక్టర్ బ్లెస్సీ ఈ చిత్రాన్ని తీశారు. పూర్తిగా ఎడారిలో తీసిన తొలి భారతీయ చిత్రం ఇది. దీని కోసం దాదాపు 15 ఏళ్లు కష్టపడ్డారు. దానికి తగ్గ ఫలితాన్ని అందుకున్నారు. ఈ మూవీ 160 కోట్లను రాబట్టింది. అలానే ఫహద్ ఫాజిల్ నటించిన "ఆవేశం" సినిమాకి ఆడియన్స్ ఫిదా అయ్యారు. మలయాళంలో మాత్రమే విడుదలైన ఈ మూవీ.. బాక్సాఫీస్ వద్ద 150 కోట్లకు పైగా కలెక్షన్స్ తెచ్చుకుంది. యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన "ప్రేమలు" మూవీ ఊహించని విజయాన్ని సాధించింది. కేవలం 3 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం 135 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. హైదరాబాద్ నేపథ్యంలో జరిగే స్టోరీ కావడంతో, తెలుగు ఆడియన్స్ కూడా బాగా కనెక్ట్ అయ్యారు. దీంతో టాలీవుడ్ లో ఆల్ టైం హయ్యెస్ట్ కలెక్షన్స్ రాబట్టిన మలయాళ డబ్బింగ్ మూవీగా నిలిచింది. టొవినో థామస్ నటించిన "ఏఆర్ఎం" సినిమా 100 కోట్ల క్లబ్ లో చేరింది. పృథ్వీరాజ్ సుకుమార్, బాసిల్ కలిసి నటించిన "గురువాయిర్ అంబలనడయిల్" సినిమా కోసం 15 కోట్లు ఖర్చు చేస్తే.. బాక్సాఫీస్ దగ్గర 90 కోట్లు కలెక్ట్ చేసినట్లుగా అంచనా వేయబడింది. మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించిన "భ్రమయుగం" చిత్రం 85 కోట్ల వరకూ వసూలు చేసింది. ఇది పూర్తిగా బ్లాక్ అండ్ వైట్ ఫార్మాట్‌లో తీసిన సినిమా కావడం విశేషం. ఇక "వర్షంగళ్కు శేషం" చిత్రం 80 కోట్లు సాధిస్తే... 7 కోట్లతో తీసిన "కిష్కింధ కాండమ్" మూవీ 75 కోట్లు కొల్లగొట్టింది. మమ్ముట్టి నటించిన "టర్బో" చిత్రం 70 కోట్ల వరకూ వసూలు చేయగలిందు. జయరామ్, మమ్ముట్టి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన "అబ్రహం ఓజ్లర్" మూవీ బాక్సాఫీస్ వద్ద 40 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. టొవినో థామస్ హీరోగా 8 కోట్లతో తీసిన "అన్వేషిప్పిన్ కండెతుమ్" చిత్రం 40 కోట్లకు పైగా వసూలు చేసింది.



లేటెస్టుగా బాక్సాఫీస్ బరిలో దిగిన ఉన్ని ముకుందన్ "మార్కో" సంచలన విజయం దిశగా దూసుకుపోతోంది. ఇప్పటికే 6 రోజుల్లోనే 60 కోట్ల గ్రాస్ రాబట్టింది. త్వరలోనే 100 కోట్ల క్లబ్ లో చేయబోతోంది. ఇలా 2024లో మలయాళ ఇండస్ట్రీ నుంచి అనేక బ్లాక్ బస్టర్ సినిమాలు వచ్చాయి.



భారీ బడ్జెట్, కళ్ళు చెదిరిపోయే గ్రాఫిక్స్, హీరో ఎలివేషన్ సీన్స్, భారీ యాక్షన్ సీక్వెన్స్ లు.. ఇవేవీ ఈ చిత్రాల్లో కనిపించవు. ఇవి చాలా తక్కువ బడ్జెట్ లో తీసిన కంటెంట్ డ్రివెన్ సినిమాలు. అయినప్పటికీ ఆడియన్స్ కు సీట్ ఎడ్జ్ థ్రిల్ ను కలిగిస్తూ, సరికొత్త అనుభూతిని పంచాయి. వీటిల్లో 'మార్కో' 'టర్బో' సినిమాలు మాత్రమే యాక్షన్ ప్రధానంగా తెరకెక్కాయి. ఓవరాల్ గా ఈ ఏడాది మాలీవుడ్ కు బాగానే కలిసొచ్చింది. మరి వచ్చే సంవత్సరం ఎలాంటి సినిమాలు వస్తాయో చూడాలి.

## నేడు అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

శాసనసభ శీతాకాల సమావేశాలు ఈ నెల 9 నుంచి 21వ తేదీ వరకు జరిగిన విషయం తెలిసిందే.

### ఏర్పాట్లను పరిశీలించిన స్పీకర్, మంత్రి శ్రీధర్‌బాబు

రాష్ట్ర మూడవ శాసనసభ, నాలుగవ సెషన్ రెండవ సమావేశాల ఏర్పాట్లను ఆదివారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరిశీలించారు. సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డిజిపి పోలీసు ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. గతంలో మాదిరిగానే ఈ సమావేశాలు సజావుగా జరిగే విధంగా చూడాలని తెలిపారు.

ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుని సమావేశాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అసెంబ్లీ సెక్రటరీ నరసింహా చార్యులకు సభాపతి ప్రసాద్ కుమార్ సూచించారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశంపై శాసనసభ కార్యదర్శి నర్సింహాచార్యులు ఎంఎల్ఎలకు లేఖల ద్వారా సమాచారం అందజేశారు. శాసనసభ నాలుగో విడతలో రెండో సమావేశంగా దీన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంఎల్ఎలందరూ హాజరు కావాలని కోరారు. శాసనసభ కార్యకలాపాల నిర్వహణ విధానంలోని 16 నియమం కింద గల రెండో నిబంధన అధికారాల మేరకు శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ సోమవారం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి పేర్కొన్నారు.

## తెలంగాణలో నేరాల రేటు ఆందోళన కలిగిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక నేరాల్లో రికవరీలు లేవు. నేరాల తీరును చూస్తుంటే బిహార్ వంటి రాష్ట్రాలతో తెలంగాణ పోటీపడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. హోంశాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి పాలనావైఫల్యానికి ఇది నిదర్శనం. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడానికి రేవంత్‌రెడ్డి కారణం" అని ఆరోపించారు. మరోవైపు.. సోషల్ మీడియాలో అభిప్రాయాలు వ్యక్తం చేసేవారిని వేధింపులకు గురిచేస్తున్నారని, ఆఖరికి పేరు మరిచిపోతే కూడా కేసులు పెట్టి, హింసించడం దారుణమన్నారు. "రాష్ట్రంలో క్రైం రేటు ను తగ్గించడానికి బడ్జెట్‌ను విడుదల చేసి, పోలీసు శాఖను బలోపేతం చేయాలి.

ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన పోలీసులే.. వరుసగా బలవన్మరణాలకు పాల్పడడం ఆందోళన కలిగిస్తోంది. ములుగులో ఎస్సై, సిద్దిపేటలో కానిస్టేబుల్ కుటుంబం, కామారెడ్డిలో ఓ ఎస్సై, కానిస్టేబుల్, సిరిసిల్లలో కానిస్టేబుల్ కుటుంబం, మెదక్ జిల్లా కొల్చారంలో హెడ్‌కానిస్టేబుల్.. ఇలా పోలీసులు ఆత్మహత్యలకు పాల్పడడం విచారకరం. ఈ ఆత్మహత్యలపై శాఖాపరమైన దర్యాప్తు చేయాలని డీజీపీని కోరుతున్నాం" అని విజ్ఞప్తి చేశారు.

## 179 మంది దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

వీల్లేకుండా పోయింది. ఆ దివారం ఉదయం థాయిలాండ్ నుంచి బయల్దేరిన జెజు ఎయిర్‌ఫ్లైట్ 7సి 226 బోయింగ్ శ్రేణికి చెందిన విమానం దక్షిణ కొరియాలోని మువాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉ. 9.30గంటలకు ల్యాండ్ అవుతూ రన్‌వేపై నుంచి జారి అదుపు తప్పింది. అదే వేగంతో వి మానాశ్రయ ప్రహరీని ఢీకొట్టి ఒక్కసారిగా పేలిపోయింది. విమానంలోని ఇం ధనం కారణంగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. విమానాశ్రయ పరిసరాలు దట్టమైన పొగలు అలుముకు న్నాయి. ఫ్రంట్ ల్యాండింగ్ గేర్ పనిచేయకపోవడమే ఈ ప్రమాదానికి కారణం గా భావిస్తున్నారు. సహాయక చర్యల కో సం హుటాహుటిన జాతీయ అగ్నిమాప క సంస్థ (ఎన్ఎఫ్ఎ) సిబ్బంది రంగంలోకి దిగినట్లు దక్షిణ కొరియా రవాణా మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

బ్యాంకాక్ నుంచి తిరిగి వస్తున్న ఆ విమానం 15 ఏళ్ల నాటి బోయింగ్ 737800 అని, ఉదయం 9.03 గంటలకు ప్రమాదం సంభవించిందని రవాణా మంత్రిత్వశాఖ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. ప్రమాదం నుంచి బయటపడ్డ విమాన సిబ్బంది స్పృహలోనే ఉన్నారని, ప్రాణాపాయ స్థితిలో లేరని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. దుర్ఘటన తరువాత ముగ్గురు వ్యక్తుల జాడ ఇంకా తెలియరాలేదు. అగ్నిజ్వాలల అదుపునకు 32 ఫైర్ ట్రక్కులు, పలు హెలికాప్టర్లు రంగంలోకి దిగాయి. దాదాపు 1,560 మంది అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ అధికారులు, సైనికులు, ఇతర అధికారులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. దక్షిణ కొరియా టెలివిజన్ చానెళ్లు ప్రసారం చేసిన ప్రమాదం ఫుటేజ్‌లో జెజు ఎయిర్ విమానం ల్యాండింగ్ గేర్ ఇంకా మూసుకుపోయిన స్థితిలో అధిక వేగంతో రన్‌వేపై నుంచి జారిపోయి చివర్లో ఉన్న కాంక్రీట్ గోడను ఢీకొనడం, దానితో పేలుడు సంభవించడం కనిపించింది. విమానం పూర్తిగా ధ్వంసం అయిందని, శిథిలాల్లో తోక భాగం మాత్రమే కొద్దిగా కనిపిస్తోందని మయూన్ అగ్నిమాపక కేంద్రం చీఫ్ లీ జియాంగ్‌యోన్ తెలిపారు.

### ల్యాండింగ్‌కు ప్రయత్నించి

జెజు ఎయిర్‌ఫ్లైట్ ల్యాండింగ్ కోసం రెండు సార్లు ప్రయత్నించిట్లు సమాచాం. తొలుత 9గంటలకు లోపాన్ని గుర్తించారు. వెంటనే పైలట్‌కు కంట్రోల్ టవర్ నుంచి సందేశం పంపారు. పక్షి ఢీ కొనడంతో లోపం తలెత్తి ఉంటుందని ల్యాండింగ్‌కు ప్రయత్నించి విఫలమయ్యారు. ఆ తర్వాత పైలట్ 'మేడే' హెచ్చరికతో అత్యవసరంగా ఎయిర్‌పోర్టులో దిగినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అయితే విమానాశ్రయం రన్‌వే చిన్నదిగా ఉండడం కూడా ప్రమాదానికి కారణం అన్న ఆరోపణలను ఎయిర్‌పోర్టు వర్గాలు తోసిపుచ్చాయి. అంతర్జాతీయ విమానశ్రయాలకు తగ్గట్టుగా ఇక్కడ రన్ వే ఉందని స్పష్టం చేశారు.

### ప్రమాదానికి అసలు కారణమేంటీ..?

ఈ విమాన ప్రమాదానికి అసలు కారణం ల్యాండింగ్ గేర్లు, టైర్లు పనిచేయకపోవడమా.. లేక మరి ఇంకేదైనా ఉందా అన్నది తేలాల్సి ఉన్నది. ఏదైనా పక్షి ఢీ కొట్టడం వల్లే ల్యాండింగ్ గేర్లు పని చేసి ఉండకపోవచ్చునని అనుమానాలు ఉన్నాయి. ప్రమాదం జరుగుతుండగా విమానం ల్యాండింగ్ గేర్లు వెనక్కే ఉన్నాయని వీడియోల్లో స్పష్టంగా కనిపించింది. విమాన ప్రమాదానికి జెజు ఎయిర్‌లైన్స్ క్షమాపణ కోరింది. ప్రమాద నివారణకు శాయశక్తులా ప్రయత్నించినట్లు తెలిపింది. బాధితుల కుటుంబాలను ఆదుకుంటామని ఒక ప్రకటనలో వెల్లడించింది. విమాన ప్రమాదంపై దక్షిణ కొరియా తాత్కాలిక అధ్యక్షుడు చోయ్ సాంగ్ మోక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. విమాన దుర్ఘటపై సమగ్ర విచారణకు ఆదేశించారు.

## కన్హా శాంతివనం ప్రపంచానికి ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)



మనస్ఫూర్తిగా సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని ప్ర స్తుతించారు. ప్రతి ఒక్కరు తమ వ్యక్తిగత జీవితాలను మెరుగు పరచుకోవాలని, సమాజహితం కోసం రెవా దాజీ దార్శనికత, నిశిత మార్గదర్శకత్వంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన కన్హాశాంతి వనాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామమని అన్నారు. కన్హాశాంతి వనం పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తుండడం మనందరికీ ఆదర్శనీయమన్నారు.

ప్రపంచ దేశాల నుంచి తెచ్చిన మొక్కలు కన్హాశాంతి వనంలో దర్శనమిస్తున్నాయని అన్నా రు. అనంతరం రెయిన్ ఫారెస్ట్, ఫెసిలిటీ వ ద్ద ఉన్న టిష్యూ కల్చర్ ల్యాబ్‌ని ప్రత్యేకంగా పరిశీలించి గాలిబుడగ (హిల్డెగార్డియా పా పులిఫోరియా) మొక్కను సిఎం నాటారు. క న్హా శాంతివన నిర్వాహకులు రెవ దాజీ మా ట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ రామచంద్రమిషన్‌ను సందర్శించడం ఆనందంగా ఉంద న్నారు. మానవుడి జీవితాన్ని హృదయ పూర్వకంగా మెరుగు పరిచేందుకు ఎలాంటి స్వార్థం లేకుండా కృషి చేస్తున్న త మ సంస్థను సిఎం అభినందించడం మరిచిపోలేని అనుభూతిగా భావిస్తున్నా మని అన్నారు. భూమిపై స్వర్గాన్ని నిర్మించడమే త మ ముందున్న లక్ష్మని, అందుకోసం పూ ర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు.

1945లో శాంతి,ఆనందం, జ్ఞానాన్ని తీసుకురావల న్న లక్ష్యంతో రామచంద్రమిషన్ ద్వారా బోధనగా లాంఛనప్రాయంగా మార్చామని అన్నారు. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, షాద్‌నగర్ ఎంఎల్ఎ వీర్లపల్లి శంకర్, చేవెళ్ల ఎంఎల్ కాలె యాదయ్య, మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదురోజుల్లో పెరగనున్న చలి తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)

రోజుల పాటు అంటే ఈ నెల 29 ఆదివారం కనిష్ట ఉష్ణోగ్రత 18 డిగ్రీల సెల్సియస్ నమోదు కాగా గరిష్టంగా 29 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైందని పేర్కొంది.

ఈ నెల 30న కనిష్టంగా 17 డిగ్రీలు, గరిష్టంగా 29 డిగ్రీలు, 31న 17 నుంచి 29 డిగ్రీల వరకు, జనవరి 1న 15 డిగ్రీలకు తగ్గి 30 డిగ్రీల వరకు, జనవరి 2న 15 నుంచి 30 డిగ్రీలు, జనవరి 3న 15 నుంచి 29 డిగ్రీలు, జనవరి 4న 15 నుంచి 30 డిగ్రీల వరకు నమోదు అవుతుందని వాతావరణ శాఖ తాజా బులిటెన్‌లో పేర్కొంది. ఉష్ణోగ్రత పగటి వేళ సరాసరిన తెలంగాణలో 29 డిగ్రీల సెల్సియస్‌గా ఉంటుందని తెలిపింది. రాత్రి వేళ తెలంగాణలో 19 డిగ్రీల సెల్సియస్‌గా ఉండే ఛాన్స్ ఉందని వాతావరణం స్పష్టం చేసింది. ఆదివారం నాడు హైదరాబాద్‌లో 29 డిగ్రీలు, రామగుండంలో 29.4 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 28.2 డిగ్రీలు, నిజామాబాద్‌లో 28.6 డిగ్రీలు, ఖమ్మంలో 30.4 డిగ్రీలు, హన్మకొండ 31 డిగ్రీలు, మెదక్ 28.2 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపింది.

### బలమైన శీతల గాలులు

బంగాళాఖాతంలో గాలి వేగం గంటకు 31 కిలోమీటర్లుగా ఉంది. తెలంగాణలో గంటకు 9 కిలోమీటర్ల వేగంతో చలి గాలి వీస్తుందని వాతావరణ పేర్కొంది. శ్రీలంక తూర్పు వైపున ఏర్పడబోయే అల్పపీడనం కారణంగా గాలులన్నీ అటువైపు వెళ్తున్నాయని భారత వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. ఈ పరిస్థితిలో వాతావరణంలో తేమ శాతం కూడా పెరుగుతుందని తెలిపింది. ప్రస్తుతం గాలిలో తేమ 40 నుంచి 50 శాతంగా ఉంటుందని పేర్కొంది. చలి కాలంలో వాయువ్య దిశ నుండి వచ్చే గాలులు గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని వెల్లడించింది. ఈ గాలులు పశ్చిమాన మధ్యధరా సముద్రం నుండి వీస్తాయని పేర్కొంది. దీంతో వాతావరణంలో పొగమంచు పెరిగేందుకు అవకాశంతో పాటు చలి తీవ్రత కూడా పెరుగుతుందని కొందరు అంటుంటారు. గాలి వేగం బంగాళాఖాతంలో గంటకు 31 కిలోమీటర్లుగా ఉండగా, ఏపీలో గంటకు 14 కిలోమీటర్లు, తెలంగాణలో గంటకు 9 కిలోమీటర్ల వేగంతో గాలి వీస్తుందని పేర్కొంది.

### చలి నుంచి జాగ్రత్తలు తప్పనిసరి

రాష్ట్రంలో రానున్న ఐదు రోజుల్లో చలిగాలుల తీవ్రత, మంచు పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సైతం హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా 65 ఏళ్లు దాటిన వృద్ధులు, రెండేళ్లలోపు పిల్లలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. పిల్లల్లో శ్వాసకోస సంబంధిత సమస్యలు వస్తాయని, వైరల్ ఇన్ఫెక్షన్లు దాడి చేసే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. హైపోథెర్మియాతో సమస్యలు వస్తాయని, మొదట జలుబు సోకి, తర్వాత వైరస్‌లతో న్యుమోనియా, ఫ్లూ వంటివి దారి తీస్తాయని చెబుతున్నారు. ఇటువంటి రోగాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. సందర్భాల్లో ఆరోగ్యం విషమించే ప్రమాదం కూడా ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అప్పర్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ వస్తుందని, దీనివల్ల శ్వాస ఇబ్బందితో పాటు దగ్గు తీవ్రమవుతుందని చెబుతున్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**